ఆలయాల్లో వసతులు కల్పిస్తాం

మౌలాలి డివిజన్ భరత్‌నగర్‌లోని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి: మౌలాలి డివిజన్ భరత్‌నగర్‌లోని శ్రీ మహంకాళి సమేత పోచమ్మ ఆలయంలో గురువారం ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మమతరెడ్డి, కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్, బాగ్యనంద్, వంశి, ఇబ్రహీం, ఈశ్వర్, శైలేందర్, సత్యనారాయణ, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, ఉశ, కుమారి, పద్మ, నాగేందర్, సంతోస్‌గుప్త, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని కమిషనర్‌కు వినతి

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, చేతన, శ్రీవాణి

నేరేడ్‌మెట్/రామంతాపూర్,ఆగస్టు 8 : స్వచ్ఛదనం, పచ్చదనం ఫొటోలకే పరిమితమైందని హబ్సిగూడ, రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీశ్, బండారి శ్రీవాణి విమర్శించారు. గురువారం డివిజన్ సమస్యలపై జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతి పత్రం సమర్పించారు. స్వచ్ఛదనం, పచ్చదనం ఫొటోలకే పరిమితం మైందని దాని వల్ల ప్రజలకు ఎలాంటి పనులు జరగడం లేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎన్ని సార్లు కలిసినా నిధులు ఇవ్వడం లేదన్నారు.ప్రత్యేక నిధులు ఇచ్చి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. కుక్కల బెడద,దోమల బెడద,డ్రైనేజీ సమస్యలు రోడ్ల సమస్యలున్నాయని వాటిని తక్షణం పరిష్కరించాలన్నారు. అలాగే వినాయకనగర్ డివిజన్ అభివృద్ధి పనులు మధ్యలో నిలిచిపోయాయని , వెంటనే నిధులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. అందుకు స్పందించిన కమిషనర్ ఆమ్రపాలి వెంటనే మంజూరు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఉప్పల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్, అధికారులు

ఉప్పల్, ఆగస్టు 8: ఉప్పల్‌లో శ్రావణమాస బోనాల ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్‌లోని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా చేపట్టారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పల్ ప్రధాన రహదారిలో అరిటికాయల భాస్కర్ ముదిరాజ్, సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాగత వేదికను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈఈ నాగేందర్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, ఏఎంసీ శ్రీనివాస్, డీఈలు నిఖిల్‌రెడ్డి, నాగమణి, చందన, ఏఈలు రాజ్‌కుమార్, సునీల్, రాజు, రవి, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన తమిళ నాడు బృందం

పీహెచ్‌సీని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న తమిళనాడు రాష్ట్ర బృందం

కీసర, ఆగస్టు 8: తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆరోగ్య అధికారుల బృందం, అదనపు ముఖ్య కార్యదర్శి నేతృత్వంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు. పీహెచ్‌సీలో వైద్యం నాణ్యత, డిజిటల్ హెల్త్ అప్లికేషన్స్, రోగులకు అందుతున్న భోజన ఏర్పాట్లు,రోగుల సంరక్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి టి. రఘునాథ్‌స్వామి, డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సరస్వతి, జిల్లా కార్యక్రమ అధికారి మల్లేశ్వరీ, జిల్లా నాణ్యత మేనేజర్ సురేశ్, పీహెచ్‌సీ వైద్యురాలు సౌందర్యలత, డాక్టర్ సుష్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన టూరిజం ఎంప్లాయీస్ యూనియన్

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ ప్రతినిధులు

ఉప్పల్, ఆగస్టు 8 : టూరిజం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావును పలువురు ప్రతినిధులు కలిశారు. ఈమేరకు టూరిజం విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. పర్మినెంటు ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందించాలన్నారు.కార్యక్రమంలో ఈటీ నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, సాంబశివరెడ్డి, రమేష్, ఇక్బాల్, గోపి, నరసింహ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

రామంతాపూర్,ఆగస్టు 8: ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం ప్రతిమా ఆసుపత్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో రామంతాపూర్ సత్యనగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రోగులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించిన మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి,మహేందర్,సూరంశంకర్,సాగర్,వెంకటాచారి, పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాజీ కార్పొరేటర్ జ్యోత్స్నానాగేశ్వర్‌రావు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం
- పలు చోట్ల అవగాహన ర్యాలీలు
- కుక్కలకు యాంటీ రేబీస్ ఇంజక్షన్లు
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

మల్లాపూర్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

శామీర్‌పేట: దోమల నివారణకు నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయిస్తున్న మండల ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సైదులు, ఎంపీవో వినుత్నారెడ్డి.

శామీర్‌పేట, ఆగస్టు 8: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సైదులు,డిప్యూటీ సీఈవో నీరజ అధికారులకు సూచించారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్, అనంతారం గ్రామాల్లో పర్యటించి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి దోమల నివారణ, మొక్కలు నాటడం వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తూంకుంట మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారి వాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ ఫౌండర్ చల్లటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వినుత్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఏఎన్ఎం లలిత, అనంతారం గ్రామంలో ఎంపీడీవో వత్సలాదేవి, ప్రత్యేక అధికారి వెంకటనర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి హర్షవర్ధన్, తూంకుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి వాణి, కమిషనర్ వెంకటగోపాల్, డిప్యూటీ ఈఈ సునీత, మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

● **మల్లాపూర్:** మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గురువరం డివిజన్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఫస్ట్ ఫేజ్ వద్ద పెద్ద నాలాలోని వ్యర్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, నాయకులు మధు ముదిరాజ్, జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, అంజయ్య, జైపాల్, రమేష్, రామకృష్ణ, శివ, అరన్జున్, అంజి, దుర్గారెడ్డి, బాలయ్యగౌడ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మల్లాపూర్ డివిజన్ భవానీనగర్ కాలనీలోని ఓపెన్ నాలాల్లో ఉన్న చెత్త తొలగింపు పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, నాయకులు అల్తాఫ్, ప్రవీణ్‌కుమార్, ఎండీ. బాబు, వీరస్వామి, కోటేశ్వరి,శ్రీనివాస్, రఘు, శ్రవణ్‌రెడ్డి, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

● **రామంతాపూర్:** డివిజన్‌లోని వివేక్‌నగర్‌లో నాలాల్లో పేరుక పోయిన మట్టి తొలగిపును కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప్పల్ డిసి ఆంజనేయులు ,అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా నేషనల్ కౌన్సిల్ ఆయుష్ ఆదేశాల మేరకు రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి కాలేజీ ఆవరణలోఎన్‌సీసీ ఇన్‌చార్జీ డాక్టర్ పార్థసారధి ఆధ్వర్యంలో గురువారం హోమియో అడిషనల్ డైరెక్టర్ ఇన్‌చార్జి డాక్టర్ వేణుకుమార్,ప్రిన్సిపల్ ఇన్‌చార్జీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి,డాక్టర్లు శ్రీదేవి, మెడికల్ సూపరిండెంట్ విజయ,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

● **మల్కాజిగిరి:**అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్‌లో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్ర మంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్, ఏఎంసీలు అజయ్, నరసింహారెడ్డి, ఏఈ లక్ష్మి, గిరి, శ్రీనివాస్, శివాని, సరిత, ఫణి, జ్యోతి, దయానంద్, రాకేష్, వెంకటేష్, రాజు, యాదగిరిగౌడ్, ప్రేమ్‌కుమార్, శరణ్‌గిరి, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో చైర్మన్లు చంద్రారెడ్డి, ప్రణీత శ్రీకాంత్‌గౌడ్‌లు నీటిలో, స్ట్రాం వాటర్ డ్రైన్‌లో టేమాఫాస్ స్ప్రే, ఆయిల్ బాల్స్ వేశారు. పశువైద్య, పశుసంవర్ధక శాఖ వారు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రేవతి, ఎంఈఓ శశిధర్,వైస్ చైర్మర్లు మల్లేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, కమిషనర్లు రాజేందర్‌కుమార్, నాగమణి, మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశం, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

● **కీసర:** మండలంలోని గోధుమకుంట, యాద్గార్‌పల్లి, చీర్యాల్ తదితర గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ పూర్ణిమ,ఎంపీడీవో గ్యామా,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్యామల ఆధ్వర్యంలో కుక్కలకు రేబిస్ టీకా మండల పశువైద్యాధికారి,జూనియర్ డాక్టర్ ప్రవీన్‌కుమార్ వేశారు.

● **నేరేడ్‌మెట్:** డివిజన్ ఆర్కేపురంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమం జీహెచ్ఎంసీ అధికారులు నిర్వహించారు.

● **జవహర్‌నగర్:** జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బాలాజీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేయర్ శాంతి, కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, కృష్ణారెడ్డి,పాఠశాల సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

● **ఉప్పల్:**చిలుకానగర్ డివిజన్‌లోని సాయిరాంనగర్‌కాలనీలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ నాలా పూడికతీత పనులను గురువారం పరిశీలించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ నేతలు జగన్, శ్రీనివాస్, బాలుగౌడ్, బంటి గౌడ్, ఇంజినీరింగ్ డీఈ నిఖిల్‌రెడ్డి, శానిటేషన్ డీఈ చందన, సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సాబీర్‌పాషా, నందగోపాల్, ప్రకాశ్, శివ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

● **మేడ్చల్:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో వీధి కుక్కలను బ్లూ క్రాస్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ మహేశ్, ఈఈ జ్ఞానేశ్వర్, వార్డు అధికారి పవన్, ఆర్పీ అనిత, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

● **బోడుప్పల్:** కార్పొరేషన్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మేయర్ అజయ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ స్రవంతికిశోర్‌గౌడ్,కమిషనర్ రామలింగం,స్థానిక కార్పొరేటర్లు, పాల్గొని మొక్కలు నాటారునాటారు.

ప్రాణమున్నంత వరకూ ప్రజా సేవ చేస్తా..

మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో గంగపుత్ర సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, ఆగస్టు 8: జీవితంలో ఎలాంటి లోటు లేని తాను ప్రాణమున్నంతవరకు ప్రజా సేవ చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో గంగ పుత్ర సంఘం నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, గ్రామగ్రామాన రోడ్లు వేశానని తెలిపారు. రావల్‌కోల్ ఒకప్పుడు దుమ్ము దూళి వెదజల్లే రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని, మంత్రిగా ఉన్న సమయంలో గ్రామంలో సీసీ రోడ్డు వేయించి అభివృద్ధి చేశామనారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రంగనాయక స్వామి కల్యాణంలో పాల్గొన్న మల్లారెడ్డి

ఘట్‌కేసర్,ఆగస్టు8: మండల పరిధి ఏదులాబాద్ గ్రామంలోని శ్రీరంగనాయక స్వామి కల్యాణోత్సవం వేద మంత్రోచ్చరణతో, భక్తుల సమక్షంలో గురువారం కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ పూజారులు మల్లారెడ్డినికి తీర్థ ప్రసాదాలను, ఆశీర్వాదాలు అందజేశారు.

ఆహారపు అలవాట్లతో 90 శాతం మందికి క్యాన్సర్

రన్ ఫర్ క్యాన్సర్ స్క్రీన్ ఫర్ లైఫ్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, గ్రేసీ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బాబు

మేడ్చల్, ఆగస్టు 8 : ఆహారపు అలవాట్ల కారణంగానే అత్యధిక మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆంకాలజీ రోబోటిక్ సర్జికల్ సీఈవో, గ్రేసీ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బాబు సుంకవల్లి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుంచి10 శాతం మాత్రమే అనువంశికంగా క్యాన్సర్ సంక్రమించిన వారున్నారని తెలిపారు. పొగాకు వినియోగించడం ద్వారా 40 శాతం క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్‌ను గుర్తించగలిగితే సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. కణ విభజన ఎలా జరుగుతుందో ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ 50 మంది విద్యార్థులు క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకోవడానికి ముందుకు వస్తే కళాశాల తరుపున ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం అక్టోబర్ 6వ తేదీన గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే రన్ ఫర్ క్యాన్సర్ స్క్రీన్ ఫర్ లైఫ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, అకడామిక్ డైరెక్టర్ సరోజారెడ్డి, అడ్మిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పీఆర్వో రవిసుధాకర్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వర్, పీడీ డాక్టర్ పీజేవీ రత్నకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో సీఐ సత్యనారాయణ, ఎస్వోటీ సీఐ శ్యాంసుందర్

మేడ్చల్, ఆగస్టు 7: అక్రమంగా రవాణా చేస్తున్న 17.5 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని మేడ్చల్ పోలీసులు ఎస్వోటీ పోలీసులతో కలిసి బుధవారం రాత్రి పట్టుకున్నారు. ఎల్‌బీనగర్ నుంచి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు అక్రమంగా రవాణా అవుతున్న బియ్యాన్ని మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కండ్లకోయలో పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి గురువారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం...ఎల్‌బీనగర్‌కు చెందిన ఫయాజ్, గజ్వేల్‌కు చెందిన రత్నాకర్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్ముకునే దందా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ చోట్ల నుంచి ఫయాజ్ 17.5 టన్నుల బియ్యాన్ని సేకరించారు. ఈ బియ్యాన్ని ఎల్‌బీనగర్ నుంచి గజ్వేల్‌కు తన లారీలో తరలించేందుకు కర్ణాటకకు చెందిన డ్రైవర్ రాజశేఖర్‌ను కుదుర్చుకున్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి బియ్యాన్ని లోడ్ చేసిన లారీని డ్రైవర్ రాజశేఖర్ మేడ్చల్ మీదుగా గజ్వేల్‌కు తీసుకెళ్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ సీఐ సత్యనారాయణ బృందం, ఎస్వోటీ సీఐ శ్యాంసుందర్ బృందం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో బాహ్య వలయ రహదారి వద్ద నిఘా పెట్టి పట్టుకున్నారు. రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకొని, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన ఫయాజ్, రత్నాకర్ పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పీడీఎస్ బియ్యం తరలింపునకు సంబంధించి పరారీలో ఉన్న రత్నాకర్, ఫయాజ్ కోసం గాలిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా వారిపై బియ్యం అక్ర మ రవాణాకు సంబంధించి రెండు కేసు నమోదయ్యాయన్నారు. తరలిస్తున్న పీడీఎస్ బియ్యం మార్కెట్‌లో కిలోకు రూ.24 పలుకుతున్నాయని, ఈ లెక్కన 17.5 టన్నుల బియ్యానికి రూ.4.20 లక్షలు అవుతాయని తెలిపారు. అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్నట్టు గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇటీవల గంజాయి రవాణా కేసులు కూడా చాలా నమోదు అవుతున్నాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు

మల్లాపూర్, ఆగస్టు 8 : ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వార్డు కార్యాలయం ఆవరణలో కేర్ హాస్పిటల్ ముషీరాబాద్ సౌజన్యంతో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ జె. ప్రభుదాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో నిర్వహించిన వివిధ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ నాగరాజ్, శివాజి, డాక్టర్ సాయి, గీతిక, ఎస్బి లైఫ్ ఇన్సూరెన్స్ సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

కాప్రా, ఆగస్టు 8: కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది ప్రజలు మృత్యువాత పడి, వేలాది మంది నిరాశ్రయులైన నేపథ్యంలో బాధితులకు అండగా నిలిచేందుకు సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్‌రెడ్డి, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, కేరళ రాష్ట్రానికి చేయూతగా రూ.5వేల కోట్లు ప్రకటించాలని కేంద్రప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నేత సతీష్ కుమార్, మహేష్, సొహైల్, కిరణ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

మేడ్చల్, ఆగస్టు 8 : పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల డిమాండ్ల సాధనకు గురువారం జిల్లాలోని పలు గ్రామ పంచాయతీల్లో సఫాయి బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తట్ట బుట్టా, పార, చీపురు పక్కన పెట్టి పంచాయతీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 పంచాయతీల్లో 50వేల మంది పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, ఆపరేటర్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుగా పని చేస్తున్నారన్నారు. వారంతా 20 నుంచి 30 ఏండ్లుగా పని చేస్తున్నా పని భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కల్పించలేదని, ప్రభుత్వ పథకాలు అమలు చేయడం లేదన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పీఆర్‌సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19వేలు చెల్లించాలని, జీవో నెంబరు 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి కేటగిరిల వారీగా రూ.15,600 నుంచి రూ.19,500 చెల్లించాలని, కారోబాల్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే వివిధ కేటగిరిలను యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 8: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట గురువారం మాస్‌లైన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా ఆరు వాగ్ధానాలు నేటికీ పూర్తి కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వరూప, డివిజన్ నాయకురాలు లక్ష్మీబాయి, ప్రభాకర్, మహ్మద్, అఫ్జల్, ఖాజామియా, ఆటో యూనియన్ నాయకులు కృష్ణ ముదిరాజ్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌సీతో సీఎంఆర్ ఒప్పందం

మేడ్చల్, ఆగస్టు 8: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల విశాఖపట్టణానికి చెందిన కౌన్సిలర్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటెన్సిస్(సీఎస్‌సీ)తో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు కళాశాల వేదికగా సీఎస్‌సీ సలహాదారుల రామ్మోహన్‌రావుతో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి గురువారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతిక పరిజ్ఞానంపై సీ డాక్, ఐఈఈఈ ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎన్ఐఈఎల్ఐటీ, వాద్వాని ఫౌండేషన్ ద్వారా 3డీ ప్రింటింగ్, రోబోటిక్ ప్రాసెసింగ్‌పై 21 శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలు, పారిశ్రామిక వ్యవస్థాపక శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ హెడ్ కుమార స్వామి, సీఎంఆర్ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం రెడ్డి, హెచ్ అండ్ ఎస్ హెచ్‌వోడీ కేవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

108లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్, ఆగస్టు 8: ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 కాల్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా పని చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ లేదా ఇంటర్ చదివిన విద్యార్థులు ఈ పోస్టులకు అర్హులన్నారు. ఇంటర్వ్యూలు నగరంలోని ఎస్ఆర్‌నగర్‌లో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ క్యాంపస్‌లో జరుగుతాయన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి 31వతేదీ వరకు అన్ని పనిదినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఆసక్తి గల అభ్యర్థులు నిజ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9246171575, 9550520402 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

శ్రీవారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

నేరేడ్‌మెట్, ఆగస్టు 8: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 19వరకు ఘనంగా జరగనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.బి. రవీంద్ర రెడ్డి తెలిపారు. గురువారం దేవాలయ ఆవరణలో విలేకరుల సమావేశంలో వార్షిక బ్రహ్మోత్సవాల వివరాలు వెల్లడించారు.

లిటిల్ ఫ్లవర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

ఉప్పల్, ఆగస్టు 8: ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాల 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 7, 8 తేదీల్లో నిర్వహించే కార్యక్రమానికి అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. వివరాలకు WWW.LFJC.CO.INలో సంప్రదించాలని తెలిపారు.

గంజాయి విక్రేత అరెస్టు

మల్కాజిగిరి,ఆగస్టు8: గంజాయి అమ్ముతున్న ఒకరిని అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్ సుబాష్ కథనం ప్రకారం... హుక్కా సెంటర్లలో వినియోగించడానికి గంజాయిని యువకుడు తీసుకుని వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారంతో మచ్చ బొల్లారంలో పోలీసులు హేమంత్‌ను అడ్డగించారు. తమదైన శైలిలో ప్రశ్నించడంతో 2కిలోల 22గ్రాముల గంజాయిని తీసుకుని వెళ్తున్నట్లు ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసుకుని ఇతని నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండుకు తరలించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSION JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT : MALKAJGIRI.
E.P.NO. 1161 OF 2023
IN
O.S.No. 94 OF 2021

Between:
Smt. P.Venkata Lakshmi, Rep. by her GPA Holder P.Sitaram Reddy ...DHR/Plaintiff
AND
M/s. Greenwell Enterprises, Rep. by its Prop. Smt. P.Uma Devi ...JDR/Defendant
To
M/s. Greenwell Enterprises. Rep. by its Prop. Smt. P.Uma Devi, W/o. Late P.Sadguru Rao, Aged about 45 Yrs., Occ: Business, R/o. 12-13/1, Annapurna Nagar Colony, Near Mande Market, Uppal, Medchal-Malkajgiri District.

Please take notice that the DHR/Plaintiff has filed the above Execution Petition for the proclamation of sale and sell the articles which are attached, to realize the decretal amount of DHR, before the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District at Malkajgiri from the scheduled premises i.e., Commercial Road Facing 2nd Floor portion of the Commercial Complex known as PSR Lakshmi Heights, bearing premises on Plot No. A-9 and A9/P in Survey No. 500, situated at Rukminipuri Housing Colony (Rukminipuri), Dr. A.S. Rao Nagar Main Road, GHMC Kapra Circle and Mandal, Medchal-Malkajgiri District.

Therefore, you above JDR is hereby informed that if you have got any objection or interest, should appear and file the same before the above-said Hon'ble Court on **03-09-2024** at 10.30 AM through Counsel or in person failing which the matter will decided on merits.

(BY ORDER OF THE COURT)
Sd/- KOTA RAMCHANDRA REDDY, Advocate
Enrollment No. AP3267/01
KOTA LAW ASSOCIATES
Off: H.No. 40-254/1, Raghavendra Nagar, Moula-Ali, Hyderabad-500 040,
Cell: 9849325055.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Sri T.Venkateshwarlu, S/o. T.China Venkata Narasaiah @ V.Narsaiah, H.No. 11-13-5/2/A, Road No. 1, Alkapuri, Saroornagar, Ranga Reddy District-500 035 (Aadhar No. 7579 7271 8162) was in the custody of the Original Registered Documents in respect of Plot No. 163, admeasuring 300 Sq.yards or 250.80 Sq.mtrs. in Sy.No. 75, situated at Sri Rama Lingeswara Nagar, Gopanpally Village, Serilingampally Mandal and Municipality, Ranga Reddy District, with the boundaries NORTH: 30' Feet wide Road, SOUTH: Plot No. 162, EAST: Plot No. 164, WEST: 30' Feet wide Road (which stands on the Name of my client and one K.Siva Subba Rao, S/o. K.Venkateshwar Rao) and on 02-07-2024 while he was travelling from Gopal Nagar to Malkajgiri on his vehicle, he was lost the Original Registered Agreement of Sale-cum-General Power of Attorney bearing Document No. 3391/2008, Dated 06-05-2008 in respect of the above said Plot (which stands on the Name of him and K.Siva Subba Rao) contained in Plastic Cover Bag and he tried his level best to trace out, but in and to that effect my client also taking steps to lodge complaint before police officials through mee-seva.

If any person or person(s) who came across the custody of the above said Original Document i.e., Original Registered Agreement of Sale-cum-General Power of Attorney bearing Document No. 3391/2008, Dated 06-05-2008 be pleased to hand-over to the undersigned or to my client.

Sd/- (K.RAJA REDDY), Advocate
Flat No. 401, Gayatri Towers, Beside Tenet Diagnostic and Paradise Hotel, Kothapet, Hyd.,
Cell No. 9848065161.